
EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
మంగళవారం
04-11-2025
పేజీలు: 02



## విశాఖలో స్వల్ప భూకంపం

విశాఖపట్నంలో మంగళవారం తెల్లవారుజామున 4 నుంచి 4.30 గంటల మధ్య స్వల్ప భూకంపం సంభవించింది. గాజువాక, మధురవాడ, రిషికొండ, భీమిలీ, కైలాసపురం, మహారాణిపేట, విశాలాక్షినగర్, అక్కయ్యపాలెం తదితర ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. కొన్ని ప్రాంతాల్లో భూమి కంపించడంతో పాటు శబ్దాలు కూడా వినిపించినట్లు స్థానికులు తెలిపారు.

## అనన్య పాండే హాట్ లుక్స్


తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ హీరోయిన్ కూడా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. కానీ తరచూ నెపోటిజం (బంధు ప్రీతి) విమర్శలను ఎదుర్కొంది. నెట్టింట ట్రోలింగ్ ను ఎదుర్కంది. అయితే అన్నిటికన్నా మరీ ముఖ్యంగా చిన్న వయసులోనే బాడీ షేమింగ్ బారిన పడిందీ అందాల తార. దీనికి తోడు ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ వరుసగా ఫ్లాప్ కావడంతో కొందరు ట్రోలర్లకు ఈ హీరోయిన్ టార్గెట్ అయిపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన ఈ హీరోయిన్ కెరీర్ ప్రారంభంలో తాను ఎదుర్కొన్న అవమానాలు, చేదు అనుభవాలను గుర్తుకు చేసుకుంది. 'నేను 18-19 ఏళ్ల వయసులో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాను. ఆ సమయంలో నేను చాలా సన్నగా ఉన్నాను. దీంతో చాలా మంది నా బాడీపై కామెంట్స్ చేశారు. కోడీ కాళ్లు.. అగ్గిపుల్లలా ఉన్నావంటూ నా శరీరంపై విమర్శలు చేసేవారు. నీ శరీరాకృతి సరిగ్గా లేదంటూ అసభ్యకరమైన కామెంట్స్ కూడా చేశారు. కానీ ఇప్పుడు నా శరీరం సహజంగానే మారుతుంటే.. 'ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంది' అంటున్నారు.



# జగన్ కాన్వాయ్ ఢీ..
# పలువురికి గాయాలు

పెనమలూరు నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ కాన్వాయ్ అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద కాన్వాయ్ వాహనాలు ఒక దాని కొకటి ఢీకొన్నాయి. దీంతో పలువురికి గాయాలు అయ్యాయి. ఈ మేరకు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి.. వాహనాలు నిలిచిపోయాయి. ఎంత మోర పెట్టుకుంటున్నా వినకుండా.. జగన్ కాన్వాయ్ ఇష్టం వచ్చినట్లు ముందుకు సాగిందని పోలీసులు ఆరోపిస్తున్నారు. వైసీపీ నేతల అత్యుత్సాహం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. పోలీసుల నిబంధనలను వైసీపీ నేతలు ఉల్లంఘిస్తున్నారు. డీజే ఏర్పాటు చేయగా.. అనుమతి లేదని పోలీసులు దాన్ని తీయించారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నేతల తీరుతో హైవేపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని పార్టీ నేతలకు పోలీసులు సూచించారు. అయితే గతంలో కూడా.. మాజీ సీఎం జగన్ పర్యటనలో ఇలాంటి వివాదాలు చోటుచేసుకున్నాయి. సత్తెనపల్లి పర్యటనలో భాగంగా ఓ వ్యక్తి కారు కిందపడి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వెంగళాయపాలెం గ్రామానికి చెందిన 50 ఏళ్ల చీలి సింగయ్య జగన్ కారు కిందపడి ప్రాణాలు విడిచారు. అలాగే.. అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటనలో కూడా వివాదం చోటుచేసుకుంది. జగన్ హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్నారు. ఆయన చూడడానికి వందలాది వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ వద్దకు దూసుకొచ్చారు. జనాలను పోలీసు సిబ్బంది నియంత్రించలేక పోయ్యారు. దీంతో జనం తాకిడితో హెలికాప్టర్ విండ్ షీల్డ్(అద్దాలు) ధ్వంసమైయ్యాయి. అయితే మాజీ సీఎం జగన్ పర్యటనలో.. ఘోరాలు, నేరాలు జరుగుతున్న ఆయన మాత్రం పర్యటనలు మానడం లేదు. పర్యటనల పేరుతో.. వైసీపీ కార్యకర్తల, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. వారి గురించి ఏమాత్రం శ్రద్ధ చూపకుండా.. తన ఇష్టారాజ్యంగా పర్యటనలు చేస్తూ.. జగన్ ప్రమాదాలకు కారణమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యటన సమయంలో.. పోలీసుల, అధికారుల నిబంధనలను పట్టించుకోకుండా.. పర్యటనలు కొనసాగిస్తున్నారని మండిపడుతున్నారు.





## 59 ఏజ్ లో ఫిట్నెస్‌తో షాకిచ్చిన సల్మాన్!

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఇప్పుడు ఒక్క సాలిడ్ హిట్ కోసం చూస్తున్న సంగతి తెలిసిందే. దర్శకుడు ఎ ఆర్ మురుగదాస్ తో చేసిన సికందర్ అనుకున్న రేంజ్ లో ఆకట్టుకోలేదు. దీనితో ఫ్యాన్స్ నెక్స్ట సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇలా తన నెక్స్ట సినిమా అలానే హిందీ బిగ్ బాస్ లో బిజీగా ఉన్న సల్మాన్ ఫిట్నెస్ పరంగా ఎలా ఉంటాడు అనేది అందరికీ తెలిసిందే. బాలీవుడ్ లో 6 ప్యాక్ లాంటివి ఎప్పుడో పరిచయం చేసిన సల్మాన్ ఖాన్ ఇప్పుడు తనకి 59 ఏళ్ల వయసొచ్చినా కూడా అదే రేంజ్ లో మైంటైన్ చేస్తుండడం చాలామందికి షాకింగ్ అని చెప్పాలి. లేటెస్ట్ గా వదిలిన తన వర్కౌట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇప్పటికీ అదే దృఢమైన ఫిజిక్ ని మైంటైన్ చేస్తూ సల్మాన్ ఫ్యాన్స్ కి మరోసారి ట్రీట్ అందించాడు. ఇలా సోషల్ మీడియాలో ప్రస్తుతం తన పిక్స్ వైరల్ గా మారాయి.

## డిసెంబర్‌లోనే ఐపీఎల్ వేలం




ఇండియన్ ప్రీమియర్ లీగ్ పంతొమ్మిదో సీజన్ వేలం డిసెంబర్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. ఆ నెల రెండో వారంలో వేలం ప్రక్రియను పూర్తి చేయాలని నిర్వాహకులు భావిస్తున్నారు. అయితే.. ఈసారి వేలం నిర్వహణ ఎక్కడ ? అనే విషయంలో మాత్రం ఇప్పటివరకూ స్పష్టత రావడం లేదు. గత రెండు సీజన్ల మాదిరిగానే ఈసారి కూడా విదేశాల్లోనూ జరుగనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.పదిహేడో సీజన్ వేలంను దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలాన్ని సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిపిన విషయం తెలిసిందే. పంతొమ్మిదో సీజన్ వేలం ప్రక్రియను యూఏఈలోని అబూదాబీలో నిర్వహిస్తారని టాక్. ఒకవేళ అక్కడ వద్దనుకుంటే ఒమన్ లేదంటే ఖతార్‌లో వేలం జరిపే అవకాశముంది ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం డిసెంబర్ 15వ తేదీన పంతొమ్మిదో సీజన్ వేలం నిర్వహణకు బీసీసీఐ సిద్ధమవుతోంది. ఒకవేళ ఆ రోజు కాకుంటే డిసెంబర్ 13-15 మధ్య కచ్చితంగా ఆక్షన్ ఉంటుందని సమాచారం. అయితే.. వేలం తేదీని ఫ్రాంచైజీలతో మాట్లాడి బీసీసీఐ ఖరారు చేయాల్సి ఉంది.



## హనుమకొండలో జోరు వాన

హనుమకొండ నగరంలో ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం జనజీవనాన్ని స్తంభింపజేసింది. వీధుల్లో వరద పోటెత్తడంతో పాటు మురుగు కాల్వలు ఉప్పొంగాయి. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, జవహర్లాల్ నెహ్రూ స్టేడియం, ఎన్జీవోస్ కాలనీ, గోకుల్నగర్ కూడలి, అంబేడ్కర్ భవనం, ఇందిరానగర్ మార్గాల్లో వరద నీరు ఉద్ధృతంగా ప్రవహించింది.

## అమ్మాయిలు చేసినట్టు మేం చేయలేకపోయాం: అశ్విన్

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. తమ చిరకాల స్వప్నాన్ని నిజం చేసుకుంటూ.. సగర్వంగా ట్రోఫీని ముద్దాడింది. గతంలో రెండు సార్లు ఫైనల్ చేరుకున్నా.. ఆఖరి మెట్టుపై బోల్తా పడిన విషయం తెలిసిందే. ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో గెలవాలన్న పట్టుదలతో పోరాడి నిలిచి గెలిచింది. విశ్వవిజేతగా చరిత్ర తిరగరాసింది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఆ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. 'భారత మహిళల జట్టు అద్భుతం చేసింది. ప్రతి ప్లేయర్ గొప్పగా ఆడారు. ఇదంతా ఒక ఎత్తయితే ఇక్కడే అసలు విషయం ఉంది. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత ట్రోఫీని తీసుకెళ్లి మిథాలీరాజ్ కు అందించింది. ఈ విషయంలో నేను వారిని అభినందిస్తున్నా. భారత పురుషుల జట్టు ఇలా గతంలో ఎప్పుడూ చేయలేదు. కొన్నిసార్లు మీడియా ముందు మాత్రం ఏదో చెబుతూ ఉంటాం. కానీ ఈ తరానికి బాట వేసిన



మునుపటి తరాన్ని పట్టించుకోము. గెలుపును మాజీలకు అంకితం చేయడం అనేది నేను ఇప్పటికి వరకు చూడలేదు. 'మా తరం జట్టు బాగుంది..' 'మీ తరం జట్టులో అంత ప్రదర్శన ఇచ్చే వాళ్లు లేరు..' అనే మాటలే చర్చలకు వస్తుంటాయి. కానీ ఇలా ట్రోఫీని వారికి అంకితం చేయడం గొప్ప విషయం' అని అశ్విన్ అన్నాడు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



# అమెరికాలో స్తంభించిన విమాన సేవలు

అమెరికాలో ప్రభుత్వ షట్‌డౌన్ ప్రభావం విమాన సర్వీసులపై తీవ్రంగా పడింది. ఈ షట్‌డౌన్ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ స్కీనర్లు, ఇతర సిబ్బంది విధులకు హాజరుకావడం లేదు. దీంతో ఎయిర్‌పోర్ట్స్‌లో సిబ్బంది కొరత ఏర్పడింది. ఫలితంగా విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం పడింది. ఆదివారం ఒక్క రోజే దాదాపు 5 వేలకుపైగా విమానాలు ఆలస్యంగా నడిచినట్లు అమెరికా మీడియా నివేదించింది. సోమవారం మధ్యాహ్నానికి 2,530కి పైగా విమానాలు ఆలస్యం కాగా, 60కి పైగా సర్వీసులు రద్దయ్యాయని పేర్కొంది. చికాగో, నెవార్క్, జాన్ ఎఫ్. కెన్నడీ, అట్లాంటా వంటి ప్రధాన విమానాశ్రయాల్లో వేలాది విమానాలు ఆలస్యమవుతుండగా, ఎయిర్‌పోర్టుల్లో భద్రతా తనిఖీల కోసం గంటల తరబడి సమయం పడుతోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. లాస్‌ఏంజిల్స్, కాలిఫోర్నియా, చికాగో, వాషింగ్టన్, న్యూజెర్సీ, న్యూయార్క్ సహా అమెరికా వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో దాదాపు ఇదే పరిస్థితి ఉంది. వారాంతాల్లో అయితే, ఈ పరిస్థితి మరింత దిగజారుతోంది. విమానం ఆలస్యం, రద్దు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేల

# అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణ

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసింది. దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, అరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది.




# ఆసక్తి రేపుతున్న దక్ష లుక్

అక్కినేని కుటుంబం నుంచి మూడో తరం వారసుడిగా తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్న యంగ్ హీరో నాగచైతన్య వినూత్న కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్న పాత్రలతో ఆకట్టుకుంటున్న చైతూ, ఈసారి పూర్తిగా కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారు. 'మజిలీ', 'లవ్ స్టోరీ', 'కస్టడీ', 'తండేల్' తర్వాత ఆయన మళ్లీ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో అడుగుపెట్టారు. ఈ కొత్త ప్రాజెక్ట్‌కి తాత్కాలికంగా 'NC24' అనే టైటిల్‌ను నిర్ణయించారు. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సుకుమార్ సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



# కరూర్ తొక్కిసలాట.. విజయ్ కీలక నిర్ణయం

కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో తమిళ స్టార్, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే సభలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాల్లో క్రౌడ్ కంట్రోల్ కోసం ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ నిర్వహించే సభలు, ప్రచార కార్యక్రమాల్లో జనసమూహాన్ని నియంత్రించడంతోపాటూ, ప్రజా భద్రతను నిర్ధరించడానికి 'తొండర్ అని' పేరుతో వాలంటీర్ బృందాన్ని పార్టీ ఏర్పాటు చేసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొత్త పార్టీని స్థాపించిన విజయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం మొదలుపెట్టారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 మంది గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన నేపథ్యంలో టీవీకే తాజా నిర్ణయం తీసుకుంది.



## భూటాన్‌లో ప్రపంచ శాంతి ప్రార్థనలు ప్రారంభం..

# వేల సంఖ్యలో హాజరైన బౌద్ధభిక్షువులు

భూటాన్‌లో ప్రపంచ శాంతి ప్రార్థనలు ప్రారంభం అయ్యాయి. నవంబర్ 4వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ నేతలు, బిక్షువులు, శాంతి దూతలు పెద్ద స్థాయిలో ఆధ్యాత్మిక సమ్మేళనంలో పాల్గొంటున్నారు. భూటాన్ రాజధాని థింపూలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. బజగురు, కాలచక్ర ప్రార్థనలు నిర్వహించనున్నారు. బౌద్ధమతంలో ఉన్న భిన్నమైన సంప్రదాయాల ఆధ్యాత్మిక గురువులు శాంతి ప్రార్థనల ద్వారా ఐక్యత చాటనున్నారు. భూటాన్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. 13 రోజుల పాటు వేడుకలు జరగనున్నాయి. ప్రఖ్యాత లామాలు, స్కాలర్స్, బౌద్ధ మతంలోని తీరవాడ, మహాయాణ, వజ్రాయన పద్ధతులను పాటించేవారు ఈ ప్రార్థనలకు హాజరవుతున్నారు. శాంతియుత, సంతోషకరమైన భవిష్యత్తు కోసం కావాల్సిన ప్రేమ, కరుణ గురించి అవగాహన క్రియేట్ చేయనున్నారు. పవిత్రమైన జాబ్జీ దోహిచోగ్ క్రియతో గ్లోబల్ పీస్ ప్రేయర్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. చాలా అరుదైన ఈ పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. శరీరాన్ని, వాక్కును, నెగటివ్ మైండ్‌ను శుద్ధి చేసే ఉద్దేశంతో ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ బౌద్ధ సంప్రదాయాలకు చెందిన గురువులు ఇంగ్లీష్, టిబెట్, దోంగ్కా భాషలు ప్రార్థనలు చేపట్టనున్నారు.

# బండ్ల గణేష్ టార్గెట్ చేసిన ఆ హీరో ఎవరు?



ఇటీవల మరోసారి ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ వరుసగా వార్తల్లోకి ఎక్కుతున్నారు. ఆ మధ్య లిటిల్ హార్ట్స్ సినిమా సక్సెస్ లో తను మాట్లాడుతూ చేసిన కొన్ని షాకింగ్ కామెంట్స్ ఏ రేంజ్ లో వైరల్ అయ్యాయో అందరికీ తెలిసిందే. ఇక లేటెస్ట్ గా యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కె ర్యాంప్ సక్సెస్ మీట్ లో తను చేసిన కామెంట్స్ అంతకు మించి షాకింగ్ గా మారాయి. ఓ హీరోని టార్గెట్ చేస్తూ చేసిన ఈ కామెంట్స్ చర్చకు దారి తీస్తుంది. సదరు హీరోని ఇమిటేట్ చేస్తూ బండ్ల గణేష్ మాట్లాడ్డం, ఆ హీరోకి బండ్ల గణేష్ కి ఏం చెడింది అనేది చర్చకు దారి తీసింది. మరి ఆ హీరో ఈ మధ్య కాలంలో ఓ సెన్సేషనల్ హీరోనే అన్నట్టుగా పుకార్లు వినిపిస్తున్నాయి. మరి వీటిపై మరింత క్లారిటీ వస్తుందేమో చూడాలి.



# హాట్‌గా దిశా పటాని


తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం టాలీవుడ్ వైపే చూస్తుంది. ఎంతో మంది తెలుగులో సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఇతర భాషల నుంచి వచ్చిన ముద్దుగుమ్మలు తెలుగులో టాప్ హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. ముఖ్యంగా కన్నడ నుంచి వచ్చిన ముద్దుగుమ్మలు మన దగ్గర స్టార్ హీరోయిన్స్ అయ్యారు. తెలుగు సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నారు. అలాగే బాలీవుడ్ నుంచి కూడా చాలా మంది భామలు వచ్చారు. పైన కనిపిస్తున్న హీరోయిన్ కూడా బాలీవుడ్ నుంచి వచ్చిన మన దగ్గర స్టార్ గా మారింది. చేసింది రెండు సినిమాలే కానీ స్టార్ డమ్ సొంతం చేసుకొని ఎంతో మంచి కుర్రాళ్ళ హాట్ ఫేవరేట్ హీరోయిన్ గా మారిపోయింది. చేసిన రెండు సినిమాల్లో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది.



# ప్రకృతితో సన్నిహితంగా విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

పటాన్‌చెరు జె.పి. ఫార్మ్స్‌లో సేంద్రియ వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యూరోకిడ్స్ స్కూల్ విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొని, సేంద్రియ పద్ధతుల్లో పంటల పెంపకం, సహజ ఎరువుల వినియోగం వంటి అంశాలను ప్రత్యక్షంగా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యంలోని మహేష్ గారిని మాదిరి ప్రిథ్వీరాజ్ గారు అభినందించారు. విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ చైతన్యం మరియు సుస్థిర వ్యవసాయంపై అవగాహన పెంపొందాలని ప్రిథ్వీరాజ్ గారు సూచించారు.

# 'చికిరి' ట్రీట్ సిద్ధం చేస్తున్న బుచ్చిబాబు..!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ చిత్రం 'పెద్ది' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటివరకు రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను భారీగా క్రియేట్ చేశాయి. ఇక ఈ చిత్ర షూటింగ్ దగ్గరపడుతుండటంతో ఈ మూవీ ప్రమోషన్స్‌ను ఒక్కొక్కటిగా స్టార్ట్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే ఈ చిత్ర సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్, సింగర్ మోహిత్ చౌహాన్, దర్శకుడు బుచ్చిబాబు కలిసి దిగిన ఫోటోను రామ్ చరణ్ తన సోషల్ మీడియా పేజీలో పోస్ట్ చేశాడు. ఏం జరుగుతోంది అంటూ ఆయన ప్రశ్నించగా.. 'చికిరి' సార్ అంటూ బుచ్చిబాబు సానా రిప్లై ఇచ్చాడు. దీన్నిబట్టి ఈ సినిమా నుంచి త్వరలోనే ఫస్ట్ సింగిల్ సాంగ్‌గా 'చికిరి' ఉండబోతుందని అభిమానులు ఫిక్స్ అయ్యారు. ఇక ఈ సినిమాలో అందాల భామ జాన్వీ కపూర్ అచ్చియమ్మ అనే పాత్రలో నటిస్తోండగా శివ రాజ్‌కుమార్, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.